
www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 13 జనవరి 2023





సచివాలయంలో కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ క్రమశిక్షణగా మెలగాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 27/1 పోలీస్ కాలనీ వార్డు సచివాలయాన్ని కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. జగనన్న భూ హక్కు పథకంలో భాగంగా రీ సర్వే పనులను వెంటనే ప్రారంభించాలని కమిషనర్ ఆదేశించారు.సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ధరించాలని కమిషనర్ ఆదేశించారు.



బాబో'య్'..అబ్బో'య్'..!

నెల్లూరునగర వైసిపిలో విభేధాలు ముదిరి పాకాన పడ్డాయి. ఒకప్పుడు కలిసి మెలిసి తిరిగిన ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మధ్య వివాదం ముదిరింది. వైసిపి రెండు గ్రూపులుగా చీలిపోయింది. నేతలు, కార్యకర్తలు, కార్పొరేటర్లు చెరో గ్రూపులో చేరారు. ఎక్కడ చిన్న వివాదం జరిగినా మీ తప్పంటే మీతప్పంటూ బయటపడుతున్నారు. నగరంలోని రెవెన్యూ, పోలీసు, కార్పొరేషన్ అధికారులు ఇద్దరి నేతల మధ్య తలలు పట్టుకుంటున్నారు. ఇక నాయకులు, కార్యకర్తల పరిస్థితి చె ప్పనవసరం లేదు. మరో ఏడాదిలో ఎన్నికలు జరుగుతోన్న నేపథ్యంలో నెల్లూరు నగరంలో ఈ వివాదాలు అధిష్టానానికి తలనొప్పిగా మారాయి. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది..

- నగర వైసిపిలో గరం..గరం
- అధికారులకు తలనొప్పులు
- నలిగిపోతోన్న నేతలు, కార్యకర్తలు
- విమర్శలు, ప్రతివిమర్శలు
- అధిష్టానం సీరియస్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో గత రెండు ఎన్నికల్లో నెల్లూరు రూరల్, నగరంలో వైసిపి విజయకేతనం ఎగురవేసింది. జగన్ ముఖ్యమంత్రి కావాలనే ఉద్దేశంతో నేతలంతా కలిసి పనిచేయడంతో పార్టీ విజయం సులువయ్యింది. ప్రతిపక్షాల బల హీనతలు, వైసిపి నేతల బలంతో ఇది సాధ్యమైంది. నెల్లూరు రూరల్‌లోనూ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం కుటుంబాల మధ్య విభేధాలు నృప్పటికి అప్పుడప్పుడు బయటకొస్తున్నారు. నెల్లూరు నగరంలో గతంలో ఎంఎల్ఎ అనిల్‌కుమార్‌యాదవ్ యువకుడిగా, అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిం చడంతో ప్రజలు ఆదరించారు. ఇదే సమయంలో ఆయన బాబాయ్ రూప్‌కుమార్‌యాదవ్ వెనుక నుంచి రాజకీయాలు నడిపారు. ఎన్నికలు నిర్వహిం చడంలోనూ, నేతలను నడిపించడంలోనూ కీలకంగా ఉన్నారు. ఎంఎల్ఎగా, మంత్రి ఉన్న సమయంలో నెల్లూరునగరంలో రూప్ కుమార్‌యాదవ్ మొత్తం వ్యవహారం నడిపించారు. అధికారులతో కార్యక్రమాలు సైతం అయనే నడిపించారు. అనిల్‌కుమార్‌యాదవ్‌కు మంత్రి పదవి పోయిన వెంటనే ఆయనపై ఆపార్టీ నేతలు తిరుగు బావుటా ఎగురవేశారు. గతంలో ఎప్పటి నుంచో ఉన్న విభేదాలు ఒక్కసారిగా బయటకొచ్చాయి. నూడా చైర్మన్, ఆర్యవైశ్య నాయకులు ముక్కాల ద్వారకానాథ్



అనిల్‌కుమార్ యాదవ్, ఎంఎల్ఎ



రూప్‌కుమార్ యాదవ్

నగరంలో ఆయనతో కలిసి ఉన్నారు.మంత్రిపదవి పోయిన వెంటనే ఆయన అనిల్ నుంచి దూరమయ్యారు. ప్రస్తుతం అనిల్‌ను పక్కన పెట్టి ఇతర నేతలను కలుపుకొని పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాబాయ్ రూప్‌కుమార్ యాదవ్, అబ్బాయ్ అనిల్‌కుమార్ యాదవ్ మధ్య పచ్చగడి వేస్తే భగ్గుమంటోంది. డిప్యూటీ మేయర్ , నుడా చైర్మన్ ఇద్దరు వేరుకుంపటి పెట్టారు. అనిల్‌కుమార్‌కు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. నెల్లూరు నగరంలో అనిల్‌కు కనీసం సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వైసిపి అధిష్టానం ఎంఎల్ఎనే నియోజ కవర్గానికి బాస్ అంటూ తీర్మానిం చింది. ఇక్కడ ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని రెవెన్యూ, పోలీసు, ఇతర అధికారులు వీరి మధ్య విబేధాలతో తలలు పట్టుకుంటున్నారు. ఒకరు పనిచేయమంటే, మరొకరు ఆ పని చేయొద్దని చెబుతున్నారు. ఇక నగరంలో నేతలు, కార్యకర్తలు, ఇద్దరి నేతల మధ్య నలిగిపోతున్నారు. ఎవరితో ఉంటే ఎవరికి కోపమో అంటూ భయం భయంగా ఉంటు న్నారు. నగరంలోని విబేధాలు అధిష్టానం దృష్టికి తీసు కెళ్లారు. వీరిద్దరిని కూర్చోబెట్టి మాట్లాడడం మానేసి, మౌనంగా ఉంటూ వస్తుంది. ఇప్పుడు వివాదం ముదరడంతో సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది.

నగరంలో భయం..భయంగా..!

నెల్లూరు నగరంలో అనిల్‌కుమార్, రూప్‌కుమార్ యాదవ్ విబేధాలతో నగరంలో ఆపార్టీనేతలు, కార్యకర్తలు వణికిపోతున్నారు. ఇటీవల గాంధీబొమ్మ వద్ద రూప్‌కుమార్‌కు చెందిన వ్యక్తి దుకాణం వద్ద కార్పొరేషన్ అధికారులు మెట్లు తొలగించడంతో పెద్ద ఎత్తున వివాదం జరిగింది. రెండో నగర పోలీసు స్టేషన్ పరిధిలో రూప్‌కుమార్‌కు చెందిన వ్యక్తులను అరెస్ట్ చేయడంతో ఆయన నేరుగా స్టేషన్‌కు వెళ్లి వారిని బయటకు తీసుకెళ్లారు. ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో రూప్‌కుమార్ యాదవ్ సొంత పార్టీ భవనాన్ని ప్రారంభించారు. అనిల్‌కుమార్ గడప గడపకు కార్యక్రమంలో ఘాటైన వ్యాఖ్యలు చేస్తున్నారు. తనకు పదవి పోతుందని మోసం చేశారని, ఇబ్బందులు పెడుతున్నారని, తనకు టైమ్ వచ్చినప్పుడు బలంగా కొడతామని హెచ్చరించారు. బుధవారం రాత్రి మూలాపేటలో కార్పొరేటర్ ఇంటిపై అనిల్ కుమార్‌యాదవ్ అనుచరులు దాడిచేసి ధ్వంసం చేశారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోననే భయంతో ఆపార్టీ నేతలు తిరుగుతున్నారు. ఆపార్టీ అధిష్టానం దృష్టిపెట్టకపోతే తీవ్రమైన నష్టం జరుగు తుందని ఆపార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మాట్లాడుతున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

బస్సు యాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20వ తేదిన నిర్వహించతలపెట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని యువజన సంఘాలు పిలుపు నిచ్చాయి. గురువారం వామ పక్ష విద్యార్థి, యువజనసంఘాలు నగరంలోని సిపిఐ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, ఏ.ఐ.ఎస్.ఎఫ్, పిడిఎస్‌యు, సంఘాల నాయకులు పాల్గొన్నారు. యువజన, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 4వ తేది వరకు (హిందూపురం నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం) బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు. అందులో భాగంగా ఈనెల 24వ తేదీన నగరంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బస్సు యాత్రలో రాష్ట్ర నాయకులు కేంద్ర నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సునీల్ , ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె షరీఫ్, పిడిఎస్‌యు నగర అద్యక్షులు ఎస్‌కె షారూక్, ఏఐవైఎఫ్ నాయకులు మధు, ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు

యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు

యువతకు దిశా నిర్దేశం చేసిన గొప్ప మహనీయులు స్వామి వివేకానంద అని జెడ్‌పి ఆనం అరుణమ్మ కొనియాడారు.గురువారం మధ్యాహ్నం యువజన సర్వీసుల శాఖ నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ, సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్, నగర మేయర్ పొట్లూరి స్రవంతి స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్ప ఉపన్యాసకులని తన ప్రసంగంతో ఎలాంటి వారినైనా ఇట్టే కట్టిపడేసే చాతుర్యం కలవారన్నారు. సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాద్ మాట్లాడుతూ దేశ భవిత యువత చేతిలో ఉందని, వారి శక్తి సామర్థ్యాలను సమాజాభివద్ధికి వినియోగించాలని పిలుప నిచ్చారు. నగర మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు మార్గదర్శకులని వారి ప్రసంగాలు యువతను మంచి స్థాయిలో నిలబెడతాయన్నారు. వారు చూపిన మార్గంలో నేటి యువత పయనించి ఉన్నత ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.



మాట్లాడుతున్న వక్తలు

సెట్నెల్ సీఈవో శ్రీ పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగిన యువజన ఉత్సవాలలో జిల్లా నుంచి కూచిపూడి లో సిహెచ్ శరణ్య రెడ్డి, కథక్ లో కె త్రిపుర నికిత ప్రథమ స్థానంలో నిలిచారని వీణ వాయిద్యంలో ఆర్. గిరిజ, ఫ్యాన్సీ వేషధారణలో బి. మషీర తతీయ స్థానాల్లో నిలిచారన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో నెగ్గిన కే త్రిపుర నికిత పి.మషిరాలను ప్రశంసా పత్రం జ్ఞాపికలు, శాలువాలతో జడ్పీ చైర్పర్సన్, సంయుక్త కలెక్టర్, నగర మేయర్ ఘనంగా సత్కరించి అభినందించారు.జిల్లా స్థాయిలో గత నవంబర్ మాసంలోజరిగిన యువజన ఉత్స వాల్లో నెగ్గిన యువతకు, ఈనెల 6,7 తేదీలలో వివిధ రంగాలలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు జ్ఞాపికలను జెడ్‌పి చైర్మన్ , సంయుక్త కలెక్టర్, నగర మేయర్ అందజేసి వారిని అభినందిం చారు. సెట్నెల్ సీఈవో పుల్లయ్య, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి మహేంద్ర రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, ఎల్డీఎం కాంత్ ప్రదీప్ కుమార్

తాగునీటి సరఫరా పరిశీలన

ప్రజాశక్తి - కందుకూరు : కందుకూరు 16వ వార్డులో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా పై గురువారం కమీషనర్ ఎస్ మనోహర్ పరిశీలన చేయడం జరిగింది. అదేవిధంగా తడి, పొడి చెత్త కార్యక్రమం పై ప్రజలకు కరపత్రాల పంపిణీ ద్వారా అవగాహన కల్పించారు. షాపుల యజమానులకు ప్లాస్టిక్ వాడవద్దని సూచించడం జరిగింది. డిఇఇ శ్రీనివాస మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రీధర్‌బాబు కవితకు అవార్డు

తోటపల్లిగూడూరు : ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఓ ఉపాధ్యాయు డు రచించిన కవిత సంపుటి అవార్డుకు ఎన్నికైంది మండలంలోని కష్ణారెడ్డిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న అవ్వారు శ్రీధర్ బాబు రచించిన ఎగురుతున్న పద్యం కవిత సంపుటి అవార్డుకు ఎన్నికైంది. గత ఎనిమిదేళ్లగా గుంటూరుకు చెందిన ప్రముఖ కవి రావి రంగారావు ఆధ్వర్యంలో జన రంజక కవి ప్రతిభా పురస్కారాలు కార్యక్రమం జరుగుతూ వస్తోంది. ఈ సందర్భంగా 2022 సంవత్స రానికి గాను అవ్వారు శ్రీధర్ బాబు రచించిన ఎగురుతున్న పద్యం కవితా సంపుటిని పంపడం జరిగింది. జన రంజక ప్రతిభా పురస్కారాలకు శ్రీధర్ బాబు పంపిన కవితా సంపుటిని ఎంపిక చేశారు. ఈ మేరకు ఫిబ్రవరి 9వ తేదీన గుంటూరులో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో శ్రీధర్ బాబు పురస్కారంతో పాటు నగదు బహుమతిని అందుకోనున్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ



ప్రజాశక్తి -పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్వగ్రామమైన మండలంలోని కాకాణి కుమార్తె పూజిత గురువారం సాయంత్రం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రతి ఏటా భోగి పండుగ రోజున తోడేరు తో పాటు ఆ పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో పేదలకు దుస్తులు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది రెండు రోజుల ముందుగానే పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. తోడేరు సర్పంచ్ అలుపూరు పెంచలమ్మ, ఎంపిటీసీ స్వర్ణ సుగుణమ్మ, మాజీ ఎంపిటీసీ ఏనుగు శశిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవీంద్ర, పొదలకూరు శివాలయం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ దాదిబత్తిన భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని వరిగొండ గ్రామ పంచాయతీ రైతులకు గురువారం అవగా హన కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయాధికారి యు. గీతాకుమారి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. వివిధ అంశాలపై జిల్లా వ్యవసాయధికారి జి. సుధాకర్ రాజు, వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ. రాజ్ కుమార్, ఇఫ్కో జిల్లా అధికారి నారాయణ వివరించారు. ఏఇఓ డి. ప్రసూన, వి ఏఎజి. సుమంత్, రైతులు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక



ప్రజాశక్తి -వెంకటాచలం : వెంకటాచలంలో 100 కుటుంబాలు మండల వెంకట శేషయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ , సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి సమక్షంలో గురువారం టిడిపిని వీడి వైసిపిలో చేరారు వడ్డిపాళెం గ్రామం నుండి తురకా పెంచలయ్య, హరిబాబు, శీనయ్య,ఉప్పు అంకయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు ఉప్పువెంకటేశ్వర్లు, జామాల సునీల్, తదితరులకు చెందిన 100 కుటుంబాలు చహెమండల వెంకట శేషయ్య యాదవ్ ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. వైసిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ 2023 నూతన సంవత్సర క్యాలెండరు ను జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. గురువారం నిర్వహించిన ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ కళాకారుడు పి, విజయ్ కుమార్ ,సాంస్కృతిక వేదిక కన్వీనర్ ఎం. పుల్లయ్య ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు కార్యదర్శిలు శేషయ్య ,వేణు ,జిల్లా కమిటీ సభ్యులు పి.సూర్యనారాయణ, రత్తయ్య ,పెంచలయ్య, శ్రీనయ్య ,నరసనయ్య, మహిళా కళాకారులు పాల్గొన్నారు

ఆటో కార్మికులపై అసత్య ప్రచారం

ఖండించిన యూనియన్

ప్రజాశక్తి -కందుకూరు : ఆటో కార్మికులపై అసత్య ప్రచారాలు చేస్తూ ఓ పిడిఎఫ్ పత్రికలో వార్త ప్రచురించడం దారుణమైన విషయమని కందుకూరు టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు సిహెచ్ మల్లికార్జున, కార్యదర్శి జి ఏసు ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరు పట్టణంలో 22 ఏళ్లగా సిఐటియు ఆధ్వర్యంలో ఆటో వర్కర్స్ యూనియన్ నడుపుతున్నాం. అప్పటినుండి కందుకూరు ఆర్టిసి డిపో, కోవూరు రోడ్డు ,గవర్నమెంట్ హాస్పిటల్ ,కోటారెడ్డి హాస్పిటల్ వద్ద స్టాండ్లు ఏర్పాటు చేసుకొని యూనియన్ నిబంధనలను ప్రకారం ఆటోలను నడుపుతున్నామని వారు పేర్కొన్నారు. యూనియన్ నిబంధనలను పాటించని వారు తొలగిపోతున్నారు. ఆర్టీసీ డిపో వద్ద ఆటోలు పెట్టుకుని రాత్రి సమయాలలో ప్రయాణికుల వద్ద పెద్ద మొత్తంలో ఛార్జీలు డిమాండ్ చేస్తున్నామని పత్రికలో అబద్ధపు వార్తను రాయడం సరికాదన్నారు.

డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో

సంక్రాంతి సంబరాలు..!



భోగి మంట వేస్తున్న ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. యువతులకు ముత్యాల ముగ్గులు పోటీలు నిర్వహించారు. గంగిరెద్దుల ఆటలు, గొబ్బెమ్మ పాటలు, హరిదాసులు, నేలటూరువారి పాళెం చిన్నారులతో జడకోపు కోలాటం, జానపద కళారూపం నిర్వహించారు. బోగి మంటలు వేశారు. యువతలు నృత్యం చేశారు. సిపిఎం

అలరించిన నృత్యాలు

పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం ప్రత్యేకంగా హాజరై సంక్రాంతి సంబరాలు వీక్షించారు. చిన్నారులు భరతనాట్యం వీక్షకు లను ఆకర్షించింది. ముందస్తు సంక్రాంతి ఆనందం నింపింది. డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ఛైర్మన్ చంద్ర రాజగోపాల్, ట్రస్ట్ నిర్వాహకులు భోగేశ్వరరావు, జయరామిరెడ్డి, నరసింహరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి సాంస్కృతిక సంబరాల్లో నృత్యం చేస్తున్న చిన్నారులు



సంక్రాంతి సంబరాలను వీక్షిస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

కొనసాగుతున్న 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరు మండలం నాయుడు పాలెం సచి వాలయం, మాగళ్ళూరు గ్రామ సచి వాలయం పరిధిలో ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన గ్రామంలో ప్రతి ఇంటికి వెళుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయుచున్న సంక్షేమ పథకాలను లబ్ధి దారులకు చేరుతున్నాయా లేదా పరిశీలిస్తూ. ప్రభుత్వం ద్వారా సహాయం కావాలంటే భరోసా నిస్తూ ముందుకు సాగారు.ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ ఏఈ కే వెంకటేశ్వర్లు, వెలుగు ఏపీఎం అశోక్, ఏపీవో వినయ్, అన్ని శాఖల అధికారులు, జడ్పిటిసి బాపి రెడ్డి, పులి రమేష్, పంచాయతీ సర్పంచ్ సూరే పద్మావతి, ఎంపీటీసీ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మహీధర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బడుగు బల హీనవర్గాలకు ఉపయో గకరంగా ఉన్నాయన్నారు.



మతోన్మాదాన్ని తిప్పికొట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి -కందుకూరు

త్వరలో జరగబోయే వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుకోసం బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొట్టే పనిలో పడిందని, దీన్ని ప్రజలు తిప్పికొట్టాలని సిపిఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ జాలా అంజయ్య చెప్పారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో సిపియం నాయకులు వల్లూరి రామకోటయ్య ప్రథమ వర్ధంతి సభ సిపిఎం నాయకులు డి రామూర్తి అధ్యక్షతన జరిగింది. జాలా అంజయ్య మాట్లాడుతూ అన్ని రంగాలలో విఫలమైన బిజెపి ఎన్నికల్లో గెలవడానికి మతో న్మాదంతో పాటు రామమందిర నిర్మాణ విషయం ప్రచారంలోకి తెస్తుందన్నారు. బిజెపి ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కార్పొరేటర్ శక్తులకు లక్షల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులను దోచిపెట్టే పనిలో ఉందని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిస్థాయిలో దిగజారిందని జీతాలు కూడా నెల మొదటి వారంలో ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పెన్షన్ దారులకు పెన్షన్లు రావడం లేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా మారిందన్నారు.కందుకూరు ప్రాంత సిపిఎం నిర్మాణంలో ఒకరైన వల్లూరి రామకోటయ్య నమ్మిన సిద్ధాంతం కోసం తుది వరకూ కొనసాగారని చెప్పారు. వైద్య వత్తిలో ఉంటూ సిపిఎం ఉద్యమంలో చురుగ్గా రాముకోటయ్య పాల్గొనే వారన్నారు. రామకోటయ్య నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన ఆశయాలను ముందుకు తీసాక పోవడం కోసం అందరం కషి చేయాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు మాట్లాడుతూ సమయపాలన పాటించడంలో రామకోటయ్య లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉండే వాళ్ళని చెప్పారు. సిపిఐ నాయకులు పి మాలకొండయ్య మాట్లాడుతూ వామపక్ష ఉద్యమాల కు రామకోటయ్య కృషి చేశారన్నారు. తొలుత రామకోటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సిపిఎం నాయకులు ఎస్ఎ గౌస్ ,ముప్పరాజు కోటయ్య ,జి వెంకటేశ్వర్లు ,జివిబి కుమార్ ,జనార్ధన స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం ,ఐద్వా నాయకురాలు ఎస్కే మనోర సుల్తానా, రామకోట కుటుంబ సభ్యులు వల్లూరి రమణమ్మ ,వల్లూరి సాంబశివరావు పాల్గొన్నారు.



రామకోటయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నేతలు



మాట్లాడుతున్న సిపిఎం నేత జాలా అంజయ్య

డాక్టర్ సుబ్బారావుకు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు : వైద్య రంగంలో ధ్రువతార, దివ్యౌషధ అన్వేషణాశీలి యల్లాప్రగడ సుబ్బారావు అని ప్రముఖ సర్జిన్ డా.పి. చైతన్య కుమార్ రెడ్డి అన్నారు. డా.సుబ్బారావు 128 వ జయంతి సందర్భముగా గురువారం పొగతోటలోని పివిఆర్ హాస్పిటల్ సమావేశ మందిరంలో పీయంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కోశాధికారి, జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ అధ్యక్షతన డా.సుబ్బారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భముగా డా.చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ డా.యల్లాప్రగడ సుబ్బారావు మద్రాసులో వైద్య విద్యను అభ్యసించి, అమెరికాలో ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలో డాక్టర్ పొంది, మానవజాతి భవితవ్యానికి, వారిని రోగ విముక్తులను చేయడానికి తన అనన్య సామాన్య ప్రతిభా పాటవంతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందారన్నారు. అనంతరం పిఎంపిలు డా.చైతన్య కుమార్ రెడ్డి కి శాలువా కప్పి, పూల మొక్కను ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డా.పి.వినీల రెడ్డి, డా.పి.అమర్నాథ్ రెడ్డి, పిఎంపి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, జి.శేషయ్య, సి.వీరయ్య, యు.రామదాసు, డి. శ్రీనివాసులు, పియంపిలు పాల్గొన్నారు.

పెంచల ప్రసాద్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-నెల్లూరు : వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో 'వందేళ్ల కథకు వందనాలు - అనుశీలన' అనే అంశంపై మల్లా పెంచలప్రసాద్ సిద్ధాంత గ్రంథం సమర్పించినందుకు ఆ యూనివర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేసిందని డాక్టరేట్ గ్రహీత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పిహెచ్.డి. సిద్ధాంతం గ్రంథానికి పర్యవేక్షకులుగా ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి వ్యవహరిం చారన్నారు. కలువాయి గ్రామంలో జన్మించి ఉన్నత విద్యనభ్యసించే క్రమంలో పరిశోధనచేసి డాక్టరేట్ అందుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను డాక్టరేట్ అందుకొనేందుకు సహాయ సహకారాలు అందజేయడం, ప్రోత్సాహించిన అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు రుణపడి ఉంటానన్నారు.

పార్కు అభివృద్ధికి ప్రణాళికలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 27 వ డివిజన్ రిత్విక్ ఎన్ క్లేవ్ ప్రాంతంలోని పార్కును అభివద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. అధికారులతో కలిసి పార్కును కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానిక పార్కు సమీపంలో ఉన్న నగర పాలక సంస్థ ఖాళీ స్థలాలను అభివద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా అందుబాటులో తేవాలని సూచించారు. పార్కులో ప్రహరీ గోడ, గేటు నిర్మాణాలు చేసి వాచ్ మెన్ ను నియమించాలని సూచించారు. పార్కులో ఉద్యాన నర్సరీ ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ మురహరి, నగర పాలక సంస్థ ఉద్యాన వన శాఖ ఏ.డి ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్.ఈ సంపత్ కుమార్, డి.ఈ శేషగిరిరావు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - కందుకూరు : మండలం విక్కిరాల పేటకు చెందిన టిడిపి కార్యకర్త ఈసా రమేష్ ఇటీవల కూలి పనులకు వెళ్లి తిరిగి వస్తూ, రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం రమేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఆ కుటుంబానికి పార్టీ ఎల్లవేలాల అండగా ఉంటుందన్నారు. రమేష్ కుమారుడు వినోద్‌కు రూ. 20వేలు ఆర్థిక సాయం అందించారు. నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు, మాజీ సర్పంచ్ గంగవరపు బ్రహ్మయ్య, స్థానిక నాయకులు గంగవరపు రవి, కొత్తపల్లి సుధాకర్ ఉన్నారు.



సంక్రాంతి సంబరాలు


ప్రజాశక్తి -కందుకూరు

స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం అంతా ముగ్గులతో అలంకరించారు. సంక్రాంతి సందర్భంగా మెప్మా ఆర్‌పిలు ముగ్గులను గురువారం వేడం జరిగింది. ముగ్గులను మున్సిపల్ కమిషనర్ మనోహర్, డిఇ శ్రీనివాసులు మూర్తి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు సందర్శించారు.ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వర్తించిన సిటీ మిషన్ మేనేజర్ కె ఇంగర్ సాల్, సిఓబి అరుణ కుమారిని అభినందించారు.

పురుగుల నివారణకు సూచనలు

ప్రజాశక్తి -ఉలవపాడు

మిరప పంటలో నల్ల పురుషులు పంటను ఆశించి తీవ్ర నష్టం చేస్తున్నయి. ఈ నేపథ్యంలో ఉద్యానవన అధికారిణి జ్యోతి పలు సూచనలు చేశారు. ఎల్ రాజుపాలెం గ్రామంలో మిరప పంటలలో తెగులు ఉధృతి ఎక్కువంగా ఉందన్నారు. ఈ నేపథోయలో వీటి నివారణకు ఫిప్రోనిల్, రీవైంట్ , పోలిస్ 40జి ఎకరానికి, వేపనూనె (10,000పిపియం) 30ఎంయల్ ఎకరానికి కలిపి పిచికారిచేయాలని జ్యోతి తెలిపారు.


చెక్కు అందజేస్తున్న దృశ్యం

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-అల్లూరు

బ్యాంకుల ద్వారా పొందే రుణాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నార్త్ సర్పంచ్ షేక్ కరిముల్లా షా ఖాదర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నార్త్ ఆములూరు గ్రామంలో భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో రాత్రి శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఆయన పాల్గొని ప్రసంగించారు. సందర్భంగా మాట్లాడుతూ మా గ్రామంలో 35 పొదుపు సంఘం గ్రూపులు ఉన్నాయని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తున్నారని తెలియజేశారు.కొత్త గ్రూపు సభ్యులు విరివిగా రుణాలు తీసుకొని పేదరిక నిర్మూలనకు కషి చేయాలని కోరారు. అలాగే గొర్రెలు,బర్రెలు,ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు బ్యాంకులు అందించడాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు విరివిగా ఇస్తున్నారని తద్వారా ఎంతోమంది లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. బ్యాంకులలో లావాదేవీలు పెరిగిన కారణంగా రుణాలు అధికంగా మంజూరు అవుతాయని వివరించారు. మాజీ సర్పంచ్ పాడేటి సుబ్బయ్య డేవిడ్, షేక్ ఖాదర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం 2 కోట్ల రూపాయల చెక్కును సంఘం గ్రూపు సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ లోకనాథం, మేనేజర్ తోట నరేష్ చంద్ర, ఏపీఎం ప్రసాద్, నార్త్ మోపూరు సిసి చైతన్య తదితరులు పాల్గొన్నారు.


ఫుట్ బాల్ పోటీలకు సిద్ధంగా ఉన్న దృశ్యం

అంతర్రాష్ట్ర ఫుట్ బాల్ పోటీలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం బి ట్ర గుంట రైల్వే ఇంగ్లీష్ మీడియం క్రీడా మైదానంలో లిటిల్ ఇంగ్లాండ్ ఫుట్ బాల్ కప్ అధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మూడురోజులు పాటు జరుగుపోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాం డ్ర యువనేస్తం వ్యవస్థాపకులు కాండ్ర సతీష్ నాయుడు హాజరై క్రీడాకారుల ను పరిచయం చేసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు యువత క్రీడలపై ఆ సక్తి చూపాలని, తద్వారా దఢ శరీరం ,మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాపట్ల వెంకట పతి, పిట్ల ప్రత్యూ ష్, జయంపు కనకయ్య, శ్రీను, క్రీడాకారులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

పట్టణంలోని 4వ వార్డు జె.ఆర్.పేటలో నూతనంగా నిర్మించిన స్వామి మండపం దగ్గర వినాయక స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మహిళలకు ముత్యాల ముగ్గులు పోటీలు నిర్వహిస్తారని కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ముగ్గులు పోటీలలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతిగా రూ.3116లు రెండవ బహుమతి రూ.2,116/లు , మూడవ బహుమతి రూ.1,516/లు అదే రోజు ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.


పరామర్శిస్తున్న నాయకులు

దాడిచేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-కావలి

మహేష్ నాయుడు చేసిన పైశాచిక దాడిలో బాధితుడైన గోచిపాతల తేజను కరవది సుబ్బారావు గురువారం ఉలవపాళ్ల లోని తేజ ఇంటి వద్ద పరామర్శించారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. తేజకు న్యాయం జరిగే వరకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.మహేష్ నాయుడు అత్యంత అమాను షంగా దాడి చేసి, విచక్షణా రహితంగా చావ బాది, ఇనుప రాడ్డుతో చంపే ప్రయత్నం చేస్తే కనీసం హత్యయత్నం కేసు నమోదు చేయకపోవడం దారుణమన్నారు. తేజపై జరిగిన దాడి దశ్యాలు చూసి నిందితులపై న్యూసెన్స్ వంటి చిన్న కేసులు పెట్టడం ఎంత వరకు సమాంజసం?అని అన్నారు. పెట్టిన అట్రాసిటీ కేసులో స్టేషన్ బెయిల్ ఇవ్వడం సిగ్గుచేటన్నారు. దీని పై తాము జాతీయ ఎస్సి కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.ఇప్పటికైనా గోచిపాతల తేజ పై దాడి చేసిన మహేష్ నాయుడు పై హత్యాయత్నం (307) కేసు నమోదు చేయాలనీ, లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతారం చేస్తామన్నారు.తేజను పరామర్శించిన వారిలోసి.పి.ఐ. కావలి నియోజక.వర్గ కార్యదర్శి నాగరాజు, సిపిఐ.(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కరవది భాస్కర్, నరసిం హారావు తదితరులున్నారు.

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-అల్లూరు

యువతీ యువకులు ఉపాధి అవకాశాలను మెండుగా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జాబ్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ ఫైస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్(సీడాప్) వారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించా మన్నారు. ఇందులో 52 మంది పాల్గొనగా 33 మందిని ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. వీరిని గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ నాయుడుపేట, ఎన్ఎస్ ఇనిస్ట్యూట్ మెంట్, ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ శ్రీ సిటీ, శ్రీరామ్ సిటీ, నెల్లూరు తదితర కంపెనీలలో ఉపాధి కల్పిస్తామని తెలియజేశారు.కార్యక్రమంలో ఏపీ లలిత, ఎపిఎం ప్రసాద్ తదితరులు ఉన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

మండలంలోని అప్పారావుపాళెం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న నరసింహులును అప్పారావు పాలెం గ్రామానికి చెందిన మల్లికార్జున దూషించాడని ఆరోపిస్తూ ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారం సాధారణ సమావేశం జరుగుతున్న సమయంలో మందిరంలోకి రాకూడదని తెలిపానని, తాను అడ్డుకున్నందుకు తనపై దూషించి దాడికి యత్నించాడని పేర్కొన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఈ ఘటనపై పంచాయతీ కార్యదర్శి నరసింహులుకు మద్దతుగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించి ఎంపీడీఓ సీ శ్రీనివాసులకు వినతిపత్రం సమర్పించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోతిరెడ్డిపాళెంలో మట్టి మాఫియా..

..మితిమీరిన వేగం
..భయాందోళనలో ప్రజలు
..నిద్రావస్థలో అధికారులు, పాలకులు

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పోతిరెడ్డి పాలెం గ్రామంలో మట్టి మాఫియా రెచ్చిపోతుంది. కొత్త పంథాకు తెర తీసిన మాఫియా ప్రతినిధులు రౌడీల పహారాలో మట్టి తరలిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు మాఫియా లీడర్ల కు సహకారం చేస్తున్నారు. అధికారులు వ్యాపార ధన దాహానికి పోతిరెడ్డి పాలెం పెద్ద ఎత్తున మట్టి తరలించడంతో అధికారులు పట్టించుకోవడం లేదు.

అర్ధరాత్రి హల్ చల్

అర్ధరాత్రి మట్టి మాఫియా పోతిరెడ్డి పాలెం హైవే సాలు చింతలలో హల్ చల్ చేసింది.మాఫియా ప్రతినిధులు కిరాయి గుండాలతో ప్రధాన సాలిచింతల కూడలిలో కాపు కాస్తున్నారు. మట్టి అడ్డుకునే వారికోసం మారణాయుధాలతో ఎదురు చూ శారు. తమకు అడ్డే లేదన్నట్లుగా మాఫియా ప్రవర్తిస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారు. 2021 పెన్నా నది చరిత్రలో ఇలాంటి ప్రవాహం లేదనే విధంగా పెన్నా నది వరద ముంచెత్తడంతో ప్రవాహానికి బుచ్చిరెడ్డిపాలెం, పోతిరెడ్డి పాలెం, కోవూరు నీట మునగడంతో ఆస్తి నష్టం జరిగింది. దీన్ని దష్టిలో పెట్టుకుని నెల్లూరు రిజర్వాయర్ నిర్మించడంతో పెన్నా నది ఒడ్డున పొర్లు కట్టలు పనులు చేస్తున్న మట్టి మాఫియా మాత్రం ఆగడంలేదు. పొర్లు కట్టపై వాహనాలు వెళ్లే విధంగా రోడ్డు ఏర్పాటు చేసుకుని విచ్చలవిడిగా మట్టి తరలిస్తున్నారు. ఏ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చిన ఎటువంటి స్పందన లేకు ండా పోతుందని ప్రజలు వాపోతున్నారు. సెబ్ అధికారులకు సమాచారం తెలిసిన ఇది మాకు సంబంధం లేదు అంటూ చోద్యం చూస్తున్నారు. రెవెన్యూ అధికారుల దష్టికి తీసుకెళ్లిన వాళ్లు చోద్యం చూస్తున్నారు. పోలీస్ శాఖ దష్టికి తీసుకెళ్తే సమాధానం కూడా చెప్పడం లేదు. ఈ మట్టి మాఫియా పై ఏ శాఖ అధికారులకు చెందుతుందో కలెక్టర్, ఆర్డిఒ చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. ఈ మట్టి మాఫియా వైసిపి మండల కన్వీనర్ కనుసన్నల్లో నడుస్తుందని ఎవరైనా మట్టి మాఫియా సంబంధించి అధికారుల దష్టికి తీసుకెళ్తే మీ అంతు తేలుస్తామని బెదిరిస్తున్నారు.వైసిపి నాయకులు కనుసన్నుల్లో అధికారులు మట్టి మాఫియాని అడుకునేందుకు అది,కారులు వివరణ అవుతున్నారు. వైసిపి నాయకులు కనుసందనలో అధికారులు పనిచేస్తున్నారు. ఏ గ్రామంలోనైనా ఆ నాయకుడు ఏ మాఫియా అధికారులు మాత్రం చోద్యం చూడాల్సిందిగా ఉండిపోతుంది. దీనిపైన అధికారులు స్పందించలేక పోతున్నారు. మట్టి మాఫియా పై స్పందించాలని కలెక్టర్ ను ఆర్డిఒను, అధికారులను కోరుతున్నారు.


మట్టి తీసుకెళుతున్న ట్రాక్టర్

ముగిసిన నెట్ బాల్ పోటీలు

..బాలుర విభాగంలో నెల్లూరు జిల్లా
..బాలికల విభాగంలో కృష్ణాజిల్లా ప్రథమస్థానం,

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 3 రోజులుగా జరుగుతోన్న అంతర్ జిల్లాల అండర్ -19 రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ నెట్ బాల్ పోటీలు గురువారంతో ముగిశాయి. రాష్ట్రంలోని 10 జిల్లాల నుంచి నెట్ బాల్ క్రీడాకారులు హోరాహోరీగా తలపడిన ఈ పోటీలలో బాలుర విభాగంలో నెల్లూరుజట్టు ప్రథమ స్థానంలో నిలువగా ద్వితీయ, తతీయ స్థానాల్లో అనంతపురం, వెస్ట్ గోదావరి జట్లు నిలిచాయి. బాలికల విభాగంలో కష్ణాజిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలువగా వెస్ట్ గోదావరిల ద్వితీయ స్థానంలో నిలిచింది. బహుమతి ప్రదానోత్సవానికి ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతి ప్రదానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు ఎంతో క్రీడాస్ఫూర్తిగా ఆటల్లో పాల్గొన్నారని, ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వాహకులు అన్ని చర్యలు తీసుకున్నారని వారిని అభినందించారు. ఆత్మకూరు పట్టణంలో మరిన్ని రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు ఎలాంటి అడ్డంకులు లేకుండా నిర్వహించడంతో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించేలా చూడాలని కోరారు. క్రీడాపోటీలకు తామందరం సహాయ సహకారాలు అందించి ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్స్ అధినేత డాక్టర్ జె ప్రణీత్ చౌదరి, కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, నోటి వెంక టేశ్వర్లురెడ్డి, పేరెంట్స్ కమిటి చైర్మన్ ఓ మల్లికార్జున, వైఎస్సార్సీపీ నాయకులు కొర్సిపాటి హరికిషోర్ రెడ్డి, ఎస్ఆర్ జె కళాశాల పీడీ సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు, హైస్కూల్ పీడీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపతయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



14 నుంచి షటిల్ పోటీలు

ప్రజాశక్తి-కోవూరు

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని షటిల్ కోర్టులో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఈ నెల 14 నుంచి 3 రోజుల పాటు పెద్ది ప్రభావతి మెమోరియల్ కోవూరు, కొడవలూరు, విడవలూరు మండలాల స్థాయిలో షటిల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.. నవీన్‌రెడ్డి, అవినాష్ రెడ్డిలు తెలిపారు. గురువారం షటిల్ కోర్టు ప్రాంగణంలో వారు మాట్లాడుతూ. మూడు మండలాల స్థాయిలో నిర్వహించే ఈ షటిల్ పోటీలు. నాకౌట్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 10,116లు, మెమెంటో, ద్వితీయ బహుమతి 8,116లు, మెమెంటో, తతీయ బహుమతి 6,116లు, మెమెంటో, 'చతుర్ధ బహుమతి, 4,116లు, మెమెంటో, పంచమి బహుమతి 2116లు, మెమెంటో అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆటలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు షీల్డులు, మెమెంటోలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మిగతా వివరాలకు 8019480480, 9966366179, 9014736166 అనే నెంబర్లకు సంప్రదించాలన్నారు.

యువజన దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కొడవలూరు

శ్రీ వెంకటేశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ పర్యవేక్షణలు గురువారం జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ పి.కుమార్ బాబు తెలిపారు. తొలుత వివేకానంద చిత్రపటానికి పూలమాలలో నివాళు లు అర్పించారు. పిదప ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్, కమ్యూనిటీ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్లు. టి. సుబ్రహ్మణ్యం, ఎస్. నర్మద, అధ్యాపకులు జి. గీత, డి. రమణ, డాక్టర్ రజని వీరితోపాటు ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యుఎఫ్ షెడ్ పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని కరటంపాడు గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు గురువారం పరిశీలించారు. చెత్త సంపద నుంచి సంపద తయారీ కేంద్రాన్ని మోడల్ కేంద్రంగా ఎంపిక చేయడంపై ఎంపీపీ హ్షారం వ్యక్తం చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సేకరించిన చెత్త నుంచి సంపద తయారీ చేసి పంచాయతీల అభివద్ధికి కషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఖాసీం, సర్పంచ్ లు సూరం ప్రసాద్ రెడ్డి, బొలిగర్ల వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, వల్లభనేని రాజేంద్ర నాయుడు, రఫీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు దేశానికే ఆదర్శమయ్యాయని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి అన్నారు.గురువారం నెల్లూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో రాష్ట్ర వ్యవసాయ అధికారుల అసోసియేషన్ వారి నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం వ్యవసాయ అధికారుల నిద్దేశించి మంత్రి కాకాణి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా వ్యవసాయ శాఖకు గ్రామ స్థాయిలో నూతన వ్యవస్థ ఏర్పడటం వల్ల రైతులకు సంబంధించిన అన్ని సేవలు అందించటానికి అవకాశం ఏర్పడిందన్నారు. వ్యవసాయ రంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు దేశానికే ఆదర్శమయ్యాయన్నారు. వినూత్నంగా ఏర్పాటు చేసిన ఆర్‌బికెల పనితీరును చూసి బ్రిటిష్ హై కమీషనర్ సైతం ప్రశంసించారన్నారు. ఈ క్రాప్ నమోదు ద్వారా రైతులకు అనేక సౌకర్యాలు సమకూరుతున్నాయన్నారు. రైతుల సేవలో కీలకంగా వ్యవహరిస్తున్న వ్యవసాయ అధికారుల సమిష్టి కషి వల్లనే ఇవన్నీ సాధ్యమవుతున్నాయన్నారు. ప్రజలకు అత్యంత చేరువగా ఉండి శాఖ ద్వారా రైతులకు విశేష సేవలందిస్తున్న వ్యవసాయ శాఖ లోని సిబ్బంది సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.అదేవిధంగా చిరుధాన్యాలను ప్రోత్సాహించేందుకు బడి పిల్లలకు వారానికి మూడు రోజుల పాటు రాగిజావ అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇందుకు ప్రేరణగా సర్వేపల్లి నియోజకవర్గం నిలవడం సంతోషకరమన్నారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖధికారి సుధాకర్ రాజు, రాష్ట్ర వ్యవసాయ అధికారుల అసోసియేషన్ అధ్యక్షులు బాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


వికెపాడులో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాదవ ఎంప్లాయిస్ సొసైటీ క్యాలెండర్‌ను జిల్లా ప్రెసిడెంట్ పోలిబోయిన ఉప్పు కొండయ్య యాదవ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు విద్య వ్యాపారం రాజకీయ రంగంలో ముందుండేలా ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలన్నారు. నెల్లూరు లోని యాదవ ఎంప్లాయిస్ భవనంలో పేద పిల్లల కోసం మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో కూలిపోయిన మనోహర్ దొడ్ల మాలాద్రి, కాకు నాగేశ్వరరావు, ఇర్ల నాగార్జున రాజు , మల్లికార్జున, పోలిపోయిన హజరత్, వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ రమణయ్య కానిస్టేబుల్ సుబ్బయ్య పాల్గొన్నారు.


ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అల్లూరు

స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో శ్రీదేవి ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలు సంఘటనలను వెలుగులోకి తీసుకు వచ్చి ప్రజల ఆధారాభిమానాలు పొందుతుందని వివరించారు. పాఠకుల అభిరుచి మేరకు భిన్న కథనాలను రాస్తుం దన్నారు. భవిష్యత్ వర్తమానంలో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పెంచల వీరేంద్ర, ఎఒ మస్తాన్, దర్శి గుంట వెంకయ్య తదితరులున్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం


ప్రజాశక్తి-ఉదయగిరి

దేకూర్ పల్లి లో ప్రారంభమైన యూత్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్. గురువారం మండల పరిధిలోని జి.అయ్యవరిపల్లి పంచాయతీ దెకూర్ పల్లి గ్రామంలో మొదటి రోజు చెరువు పల్లి, మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామాల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మ్యాచ్ లో తుది నిర్ణయం అంపైర్లదే అని ఈ విషయాన్ని పోటీలో పాల్గొనే టీములు గుర్తించాలన్నారు. ప్రతి టీం సభ్యులు సమయపాలన పాటించాలన్నారు. వెంకటాపురం టీమ్ పై జి.చెరువు పల్లి టీం గెలుపొందారు. కార్యక్రమంలో టోర్నమెంట్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి మర్రిపాడు

మండలంలో ఖాళీగా ఉన్న 07గ్రామ వాలంటీర్ల పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీఓ నాగమణి ఒక ప్రకటనలో తెలియజేశారు.మండలంలో నందవరం బిసి జనరల్ మహిళలు 03, చిలకపాడు ఓ సి జనరల్ 01,ఏపీలిగుంట బీసి జనరల్ 01,పడమటి నాయుడుపల్లి ఎస్సీ జనరల్ 01,చిన్నమాచనూరు ఓ సి జనరల్ 01గ్రామ సచివాలయాలలో ,ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు.అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై, పనిచేయు పంచాయతీవారై ఉండాలి.2023జనవరి 1నాటికి 18సంవత్సరాలు నిండి 35సంవత్సరాలు లోపు ఉండాలని, నిబంధనల ప్రకారం రిజర్వే షన్లు వర్తిస్తాయన్నారు. మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తారు.ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్ నెంబర్, విద్యార్హతల, నివాస ధ్రువీకరణ పత్రాలను వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.అర్హత కల్గిన వారిని మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.దరఖాస్తుల స్వీకరణ జనవరి 1నుంచి 18వరకు,పరిశీలన 19న,మౌఖిక పరీక్షలు, ఎంపిక 20నుంచి 21వరకు,వాలంటీర్లు 23వ తేదీన పని చేయాలన్నారు.


తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

నాటుసారా ఊట ధ్వంసం

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని మూర్తి రాజు పురం గ్రామంలో గురువారం సెబ్ అధికారులు విస్తత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కోవూరు సెబ్ సిఐ నరహరి మాట్లాడుతూ గతంలో ఇక్కడ నాటు సారా తయారీకి రంగం చేసిన బెల్లం ఊట తదితర సామగ్రిని ధ్వంసం చేయడం జరిగిందని తెలియజేశారు. గూగుల్ మ్యాప్ ద్వారా ఆ ప్రదేశాన్ని గుర్తించి బుచ్చి, కావలి సిఐలు సూర్యనారాయణ, కూరాకుల శ్రీనివాసులు, కోవూరు బుచ్చి ఎస్ఐలు శ్రీనివాసరావు, అంజయ్య తనిఖీలు చేశామని వివరించారు. ఇక్కడ అలాంటి ఆనవాళ్లు ఎక్కడా లేవని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నాటు సారా తయారు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ మస్తాన్ ఉన్నారు.



ముందస్తు సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని శ్రీనివాస ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి గాలిపటాలు తయారుచేసి ఎగురవేసే పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గార్లపాటి సురేష్ బాబు భారతదేశంలో పండుగల గొప్పతనం, సమాజానికి చేసే హితాన్ని వివరించారు. ఈ సందర్భంగా సాంస్కతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షరీఫ్, ఇన్‌ఛార్జి శ్రీనివాసులరెడ్డి, మహబూబ్ బాషా, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వివేకానంద జయంతి

ప్రజాశక్తి-కావలి

వివేకానంద యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తారని విశ్రాంత అధ్యా పకురాలు మదురాంతకంనళిని పేర్కొన్నారు.స్వామివివేకానంద 160 వ జయంతి సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఛైర్మెన్ డి.రవిప్రకాష్ మాట్లాడారు.

కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు డి.సుధీర్ నాయుడు, జి.ప్రసన్నాంజ నేయులు, ఏవి హనుమకుమార్ , ఓరుగంటి వెంకటేశ్వర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

బిట్రగుంటలో

స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా నెల్లూరులో గురువారం నిర్వహించిన 4 రన్ విభాగంలో బిట్రగుంట వాకర్ అసోసియేషన్ సభ్యుడు మద్దిబోయిన రమణయ్యకు మొదటి బహుమతి గెలుపొందారని , బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు పేర్కొన్నారు.కార్యక్రమంలో బిట్రగుంట అసోసియేషన్ సభ్యుడు జీవన్ కుమార్ పాల్గొన్నారు.